Andhra Jyothi    Dt- 14/03/14.

# సాంకేతిక పరిజ్ఞానం ప్రజలకు సౌకర్యవంతంగా ఉండాలి

## హెచ్‌ఎంఆర్ ఎండీ ఎన్‌వీఎస్ రెడ్డి




సదస్సులో మాట్లాడుతున్న ఎన్‌వీఎస్.రెడ్డి, హాజరైన అధికారులు

ఆంధ్రజ్యోతి, హైదరాబాద్ సిటీ : ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లోని ప్రాజెక్టుల్లో వినియోగించే సాంకేతిక పరిజ్ఞానం ప్రజావసరాలను తీర్చేలా ఉండాలని హైదరాబాద్ మెట్రోరైల్ లిమిటెడ్ (హెచ్‌ఎంఆర్) మేనేజింగ్ డైరెక్టర్ ఎన్‌వీఎస్.రెడ్డి సూచించారు. పోటీయుగంలో ఉత్పత్తుల తయారీ, సరఫరా వేగవంతంగా ఉండాలన్నారు. 'అనుసంధాన ప్రపంచం- ప్రాజెక్టు మెనేజ్‌మెంట్' అంశంపై టెక్ మహీంద్రాలో జరిగిన సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రాజెక్టులకు మేనేజర్లుగా వ్యవహరించే వారు అది పూర్తయ్యేంత వరకు అనుక్షణం అప్రమత్తంగా ఉండాలన్నారు. నగర పౌరులకు సేవలందించేందుకు మెట్రో రైల్ అందుబాటులోకి రానుందని పేర్కొంటూ.. ప్రాజెక్టులో భాగంగా వినియోగిస్తున్న సాంకేతిక పరిజ్ఞానం తదితర అంశాలను వివరించారు. మెట్రో రైల్ వేగాన్ని నియంత్రించే అధునాతన సిగ్నలింగ్ వ్యవస్థ, నయా టికెటింగ్ గేట్ విధానం, సమీప క్షేత్ర అనుసంధానం వంటి సేవలకు లేటెస్ట్ టెక్నాలజీ వినియోగిస్తున్నట్టు తెలిపారు. కోచ్‌లు, ట్రాక్, శబ్ద నియంత్రణ తదితరాల ప్రత్యేకతలనూ సదస్సులో వివరించారు. ప్రజలకు వెసులుబాటుగా ఉండే సౌకర్యాలు కల్పించేందుకు టెక్నాలజీని వినియోగించడంలో ఇంజనీర్లు ముందుండాలని సూచించారు. సదస్సులో ఇన్ఫోటెక్ ఎంటర్‌ప్రైజెస్ చైర్మన్ బీవీఆర్.మోహన్‌రెడ్డి, టెక్ మహీంద్రా చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ ఏఎస్.మూర్తి మాట్లాడారు.

Indian Express - Dt! - 14.03.2014

# Hyd Metro Trains will be Intelligent, Says NVS Reddy

## They can communicate among themselves, claims HMR managing director

**Express News Service**

**Hyderabad:** Technology should serve the needs of people through any project undertaken by private sector enterprises or government organisations, Hyderabad Metro Rail managing director NVS Reddy has said.

Delivering a keynote address at Tech Mahindra's conference on 'Project Management in Connected World' here on Thursday, he emphasised the need for project managers to be agile and alert to the needs of the people to deliver services and products at a very high speed in today's globalised and 'connected' world.

**MODERN FEATURES**

- AFC gates with NFC technology
- Ultra-modern coaches with ergonomic design suiting the average Indian body features
- Ballastless track with head-hardened rails and fastening systems
- Use of 'track master' to lay tracks to millimetre-level accuracy

Illustrating how latest technologies were being harnessed for bringing competitive edge to Hyderabad city and for serving Hyderabadis through metro rail, he explained as to how the 'intelligent' metro trains which can communicate with each other and the sophisticated signalling and train control systems of CBTC (communication-based train control system) increase the speed, frequency and safety of metro trains.

The latest ticketing gate systems (AFC gates) with near-field communication (NFC) technology; ultra-modern coaches with ergonomic design suiting the average Indian body features; ballastless track with head-hardened rails and fastening systems increasing the riding comfort of trains and lowering noise levels; use of 'track master' for laying tracks with millimetre level accuracy, etc were explained.

Use of a curing compound to avoid utilisation and spillage of water while curing the concrete pillars and stations, global coordinates and digital global positioning system to avoid sensitive structures were highlighted by Reddy to goad engineers that they should use technology for the comfort and convenience of people and metro rail commuters.

The Hindu - 14.03.2014

# "Technology should serve people's needs"

**HYDERABAD:** Technology should serve the needs of people through projects undertaken either by private sector enterprises or government organisations. Project managers too need to be agile and align themselves to the needs of the people to deliver services and products at a very high speed in today's "connected" world, said HMR MD N.V.S. Reddy on Thursday.

He was delivering a key note address at Tech Mahindra's conference on 'Project Management in Connected World' here.

Vaartha    Dt 14/03/14

# సురక్షిత సాంకేతిక పరిజ్ఞానంతో మెట్రోరైల్ : ఎన్‌విఎస్‌రెడ్డి

**హైదరాబాద్ మార్చి 13 ప్రభాతవార్త :** ఆధునిక సాంకేతిక విజ్ఞాన ప్రయోజనాలు ప్రజలకు అందాలని, సురక్షిత సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందిన మెట్రోరైల్ ప్రజల అవసరాలను వేగంగా తీర్చగలదని హెచ్‌ఎంఆర్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.వి.ఎస్.రెడ్డి అన్నారు. టెక్‌మహేంద్ర ఆధ్వర్యంలో గురువారం జరిగిన 'ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ ఇన్ కనెక్టెడ్ వరల్డ్' సదస్సులో హెచ్‌ఎంఆర్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.వి.ఎస్.రెడ్డి కీలకోపన్యాసమిచ్చారు. ఈ సందర్భంగా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న 15 వేల మంది టెక్ మహేంద్ర ప్రాజెక్ట్ మేనేజర్లను ప్రభావితం చేసిన ఉపన్యాసం సందేశాత్మకంగా ఉంది.. ఆయన మాట్లాడుతూ ప్రాజెక్టు మేనేజనేజర్లు నిత్యం అప్రమత్తంగా ఉండాలన్నారు. అలాగే ప్రజల అవసరాలను గుర్తించి వినూత్న తరహాలో సేవలందించేందుకు సంసిద్ధంగా ఉండాలని చెప్పారు. ప్రాజెక్టు మేనేజర్లు అందించే సేవలు ప్రపంచాన్ని అనుసంధానం చేసేవిగా, వేగవంతంగా ప్రజలను సంతృప్తి పరిచాలని, ఈ తరహాలో ఉన్న సేవలకు మాత్రమే ఆదరణ ఉంటుందన్న విషయాన్ని దృష్టిలో ఉంచుకుని పనిచేయాలని సూచించారు. సాంకేతిక పరిజ్ఞానం ప్రజల అవసరాలు తీర్చేదిగా ఉండాలని అన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ప్రజల ముందుకు తీసుకుపోయేందుకు నిరంతరం కృషి జరగాలని చెబుతూ ఇందుకు ఉదాహరణగా మెట్రో రైల్ ప్రాజెక్టును ఆవిష్కరించే క్రమంలో ప్రాజెక్టులో ప్రవేశపెట్టిన ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం గురించి వివరించారు. అంతేకాకుండా అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం కలిగిన మెట్రోరైల్ ఎంత తెలివిగా ప్రయాణికులకు సేవలందిస్తాయో వివరించారు. కమ్యూనికేషన్ బేస్డ్ ట్రైన్ కంట్రోల్ సిస్టమ్(సిబిటిసి) ద్వారా రైళ్ల గమనాన్ని నిర్వహించటంలో వినియోగించి సాంకేతిక పరిజ్ఞానం సురక్షితమైనదని చెప్పారు. ఆధునిక టికెటింగ్ గేట్ సిస్టమ్(ఎఫ్‌సి గేట్స్), నీయర్ ఫీల్డ్ కమ్యూనికేషన్(ఎన్‌ఎఫ్‌సి) టెక్నాలజీ, అల్ట్రా మాడ్రన్ కోచ్‌లు భారతీయులు శరీర తత్వానికి అనుగుణంగా తయారు చేయబడ్డాని, విగటం అనే సమస్యను పూర్తిగా నివారించిన రైలుపట్టాలు, రైలు ప్రయాణాన్ని వేగవంతం చేస్తాయన్నారు.





సభలో మాట్లాడుతున్న ఎన్‌విఎస్.రెడ్డి

అంతేకాకుండా రైలు పట్టాలు వేసేందుకు ట్రాక్‌మాస్టర్‌ను వినియోగించినట్లు చెప్పారు. డిజిపిఎస్ టెక్నాలజీ ద్వారా అతితక్కువ నీటితో కాంక్రీట్ పిల్లర్ల క్యూసింగ్ చేసిన తీరును సంబంధిత సాంకేతిక ప్రయోజనాలను వివరించారు. దీనికంటే ముందుగా ఇన్ఫోటెక్ ఎంటర్ ప్రైజెస్ ఛైర్మన్ బి.వి.ఆర్.మోహన్‌రెడ్డి మాట్లాడుతూ సర్వీస్ ఎకానమి, టెక్నాలజీ స్కిల్స్ అండ్ స్పీడ్ నీడెడ్ ఫర్ ఎగ్జిక్యూటింగ్ ప్రాజెక్టలను వివరించారు. ఈ కార్యక్రమంలో టెక్ మహేంద్ర చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ ఎ.ఎస్.మూర్తి సభనుద్దేశించిన సందేశమిచ్చారు.